

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

శుక్రవారం 05, సెప్టెంబర్ 2025 పేజీలు - 8




## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాం కలెక్టర్ తనిఖీ

**నల్గొండ జిల్లా బ్యూరో**

జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్ని రాజకీయ పక్షాల ప్రతినిధులతో కలిసి గురువారం తనిఖీ చేశారు. నిరంతరం నిర్వహించే తనిఖీలలో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అలాగే ఆయా పార్టీ ల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. అక్కడ ఉన్న బందోబస్తు, భద్రత విషయాలను భద్రతా సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. ఎప్పటిలాగే ఈవీఎం గోదాంలో ఈవీఎంలను పరిశీలించిన అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాంకు సీల్ వేయించారు. టిడిపి నుండి మల్లికార్జున్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి అశోక్, టిఆర్ఎస్ నుండి పిచ్చయ్య, బీఎస్పీ నుండి యాదగిరి, బిజెపి నుండి లింగస్వామి, సిపీఎం నుండి నర్సిరెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి అన్సారి, హాజరు కాగా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.

# నిలిపివేసిన 'ఆరోగ్య శ్రీ' సేవలు

- ప్రైవేట్ ఆస్పత్రుల కీలక నిర్ణయం
- ప్రమాదంలో పేద ప్రజల ప్రాణాలు
- ప్రభుత్వం బకాయిల చెల్లింపు పై ఆసుపత్రుల అసంతృప్తి
- చిన్న, మధ్యస్థాయి ఆసుపత్రుల ఆందోళన



**నల్గొండ జిల్లా బ్యూరో**

పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకంలో ఎంతో మంది పేద ప్రజలకు ఉపయోగపడేది. పేద ప్రజలకు వైద్యం నిర్వహించిన ప్రైవేటు ఆసుపత్రుల యజమాన్యాలకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు నెలల తరబడి పెండింగ్లో ఉండడంతో ఆరోగ్యశ్రీ సేవలు చేయలేమని యాజమాన్యాలు నిర్ణయం తీసుకున్నాయి. ఇప్పటివరకు కోట్లాది రూపాయలు ప్రభుత్వం చెల్లించాల్సి ఉన్నప్పటికీ సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ డబ్బులు విడుదల చేయడం లేదని యాజమాన్యాలు పేర్కొంటున్నాయి. అయితే ఇలాగైతే ఆరోగ్యశ్రీపై వచ్చే పేద ప్రజలకు వైద్యం చేయలేమని ఆసుపత్రి నిర్వాహకులు చెప్తున్నారు. పాత బకాయిలు చెల్లిస్తేనే పేదలకు అందించే వైద్యంపై పునరా ఆలోచన చేస్తామని ప్రవేట్ ఆసుపత్రుల యజమాన్యాలు పేర్కొంటున్నాయి. మొత్తం మీద నల్గొండ జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల నిర్ణయంలో పేద ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించిన ఎలాంటి స్పష్టమైన హామీ రాలేదని బిల్లుల పెండింగ్ ఉండడంతో ముఖ్యంగా చిన్న, మధ్యస్థాయి ఆసుపత్రుల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కొన్ని ఆసుపత్రులు మూసివేయాల్సిన పరిస్థితిలు ఏర్పడిందని ప్రైవేటు ఆసుపత్రుల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రోగుల చికిత్సలో తీవ్ర ఆటంకం తలెత్తే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఆరోగ్యశ్రీ పథకం ఆధారంగా ఉచిత సేవలు పొందుతున్న వేలాదిమంది రోగులకు ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. అత్యవసర సేవల కోసం పేద ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి భారీ డబ్బులు ఖర్చు చేయవలసి వస్తుందని వైద్యులు పేర్కొంటున్నారు. ఆర్థిక భారాన్ని భరించలేక వైద్యులకు జీతాలు కూడా ఇవ్వలేకపోతున్నామని ప్రవేట్ యజమానులు పేర్కొంటున్నారు. ఆరోగ్యశ్రీ తో పాటు జర్నలిస్టులు, ఉద్యోగుల హెల్త్ స్కీమ్ కూడా నిలిచిపోనున్నాయని తెలుస్తుంది. ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వానికి నివేదించినప్పటికీ పట్టించుకోలేదని అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోకపోతే జిల్లాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వైద్య సేవలు నిలిచిపోయే ప్రమాదం ఉందని పలువురు పేర్కొంటున్నారు. పేద ప్రజల కోసం అమలు చేస్తున్న అత్యంత ప్రజాదరణ పొందిన పథకం నిలిచిపోతే పేద రోగుల ప్రాణాలు ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడవచ్చు అని వైద్య వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో మరమ్మతులు చేయించండి

- సంబంధిత అధికారులకు కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలు



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో అవసరమైన చోట మరమ్మతులు చేయించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్ లో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆర్ అండ్ బి, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, విద్యా, ఆరోగ్య శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ. వర్షానికి దెబ్బతిన్న డ్రైనేజీ, ప్రధాన రహదారులు, పాఠశాల భవనాలు, ఆసుపత్రి భవనాలు, మంచినీటి సరఫరా పైపులైన్, అంగన్వాడి కేంద్రాలకు సంబదించిన మరమ్మతు పనులను పూర్తి చేయాలన్నారు. జిల్లా ప్రధాన రహదారులు,గ్రామపంచాయతీ పరిధిలో దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేయించాలన్నారు. తెగిపోయిన పైపులైన్ కనెక్షన్, డ్రైనేజీ పనులను కూడా మరమ్మతులు చేయించాలని రీచించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో, పల్లె దవాఖాన, ఎక్కడ అయిన పాత భవనాలు ఉండి అవి ఇటీవల కురిసిన వర్షానికి దెబ్బతిన్నట్లైతే వాటిని గుర్తించి వెంటనే రిపేర్లు చేయాలన్నారు. పాత స్కూల్ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు వర్షాలకు దెబ్బతిన్న వాటిని వెంటనే మరమ్మతులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మెప్మా సంఘాలకు బ్యాంకర్లు కొత్త మెలిక

## ఉద్యమ్ ఆధార్ ఉంటేనే రుణాలకు అవకాశం

నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు లింకేజీ విషయంలో బ్యాంకర్లు కొత్త మెలిక పెట్టాయి. రుణం తీసుకునే ప్రతి మహిళ 'ఉద్యమ్ ఆధార్'తప్పనిసరిగా కలిగా ఉండాలని చెప్పడంతో వారంతా అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికిప్పుడు ఈ ప్రక్రియ అందరితో పూర్తి చేయాలంటే సాధ్యమేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.సాధారణంగా చిన్నతరహా పరిశ్రమలు స్థాపించేవారు తమ వ్యాపార కార్యకలాపాలు ప్రారంభించేందుకు 'ఉద్యమ్ ఆధార్'ను తప్పనిసరిగా తీసుకోవాలని బ్యాంకర్లు చెబుతుంటారు.దీన్ని ప్రభుత్వ రుణంతో స్వయం ఉపాధి పొందే సంఘాలకూ వర్తింపజేస్తున్నారు. సంఘం తరఫున కనిష్ఠంగా రూ.లక్ష నుంచి అత్యధికంగా రూ.20లక్షల వరకు రుణాలు తీసుకునే వారందరూ ఉద్యమ్ ఆధార్ పత్రాన్ని తీసుకోవాలని చెప్పడంతో వారంతా ఇబ్బందులు పడుతున్నారు.

**ఇబ్బందేంటి ?**

ఉద్యమ్ ఆధార్ తీసుకోవాలంటే పాన్‌కార్డు,ఆధార్ కార్డు రెండూ ఉండాలి.పాన్,ఆధార్‌తో కచ్చితంగా అనుసంధానమై ఉండాలి.రుణం తీసుకునేవారు ఏదో ఒక వ్యాపారం నడుపుతున్నట్టుగా ట్రేడ్ లైసెన్స్ లాంటి పత్రాలను తీసుకోవాలి. ఇవన్నీ ఉంటేనే ఉద్యమ్ ఆధార్ పత్రాన్ని తీసుకోవచ్చు.ఉభయ జిల్లాల్లో చాలామందికి పాన్ ఉన్నా ఆధార్‌తో అనుసంధానంకాలేదు.ఇప్పటికిప్పుడు చేయించుకోవాలన్నా కనిష్ఠంగా 15 రోజులు పడుతుంది. రూ.1100 వరకు ఖర్చు అవుతుంది. రెండు కార్డుల్లో పేర్లలో చిన్న లోపాలున్నా మరిన్ని ఇబ్బందులు తప్పవు. ఇదంతా మెప్మా సభ్యులకు భారంగా మారుతుంది. దీంతో రుణాలపై ఆసక్తి చూపేందుకు అవకాశం లేకుండా పోతుందన్న ఆవేదన వారిలో వ్యక్తమవుతోంది.



# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



మేళ్లచెర్వు,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని రేవూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులందరూ కలసి విద్యార్థులందరికి బెల్ట్,ఐడి కార్డులు అందచేశారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎం షేక్ ఫాతిమా మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్య,నోట్ పుస్తకాలు,యూనిఫామ్, ఐడికార్డ్స్,బెల్ట్,ఐడి కార్డ్సు, వాటర్‌బాటిల్స్ అందించామని, నాణ్యమైన మధ్యాహ్న భోజనంతో పాటు ప్రశాంతమైన వాతావరణంలో ఒత్తిడి లేనటువంటి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహారావు,శ్రీరంగరాజు, రామలింగేశ్వరరావు, శ్రీనివాసరావు,తబిత,రవి,నాగవాసిని పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** పట్టణ కేంద్రంలోని జెబిఎం ఒకేషనల్ జూనియర్ కళాశాలలో డాక్టర్



సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతిని పురస్కరించుకోని జాతియ ఉపాద్యాయ దినోత్సవ సందర్భంగా ఆయన చిత్ర పటానికి కళాశాల ప్రిన్సిపల్ బి మహేందర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. విద్యార్థులు అద్యాపక బృందాన్ని ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఉపాద్యాయులు జి.రవి కుమార్, ఎ.స్వామి, పి లింగస్వామి, సిహెచ్ స్వామి, శ్రీను, ఎస్ నర్సింహ, శ్రీను, భాగ్యలక్ష్మి, శీరిష, నిరోష, విద్యార్థులు పాల్గోన్నారు.

**చౌటుప్పల్ :** పట్టణ కేంద్రంలోని జెబిఎం ఒకేషనల్ జూనియర్ కళాశాలలో డాక్టర్



సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతిని పురస్కరించుకోని జాతియ ఉపాద్యాయ దినోత్సవ సందర్భంగా ఆయన చిత్ర పటానికి కళాశాల ప్రిన్సిపల్ గంగాపురం జంగయ్య పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను సత్కరిస్తూ వారి పట్ల గౌరవాన్ని చాటారు. ఈ సందర్భంగా కళాశాల కరప్సండెంట్ గంగాపురం నిర్మల మాట్లాడుతూ.. ప్రతి సృజనాత్మకత వ్యక్తికరణ, జ్ఞానంలో ఆనందాన్ని మేలుకొల్పడం ఒక ఉపాద్యాయుడి కళ. విద్యా అనేది కుండని నింపడం కాదు నిప్పును వెలిగించడం అని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎండి సనా, ఎస్ అంజయ్య, రంజిత్,బి మాధవి, కృష్ణవేణి, సిహెచ్ యువరాజు విద్యార్థులు పాల్గోన్నారు.

**చౌటుప్పల్ :** ఎగిరే గాలిపటం విద్యార్థి అయితే, దానికి ఆధారమైన దారం గురువని గ్రీన్ గ్రోవ్ పాఠశాల చైర్మన్ బండి వీణ-అనీల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతిని పురస్కరించుకోని జాతియ ఉపాద్యాయ దినోత్సవ సందర్భంగా ఆయన చిత్ర పటానికి గ్రీన్ గ్రోవ్ పాఠశాల చైర్మన్ బండి వీణ-అనీల్ కుమార్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. విద్యార్థులు అద్యాపక బృందాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరక్టర్ ఎస్ లక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాద్యాయులపై ఉందని తెలిపారు. విద్యార్థులు ఉపాద్యాయులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.



**చౌటుప్పల్ :** గురువు మన జీవితానికి వెలుగు చూపే వెలుగు వంటి వారని



విద్యార్థులు శ్రద్ధగా చదివి గురువులకు గౌరవం ఇవ్వాలని ఎలికట్టే గురువారావు అన్నారు. పట్టణ కేంద్రంలోని శ్రీచైతన్య పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతిని పురస్కరించుకోని జాతియ ఉపాద్యాయ దినోత్సవ సందర్భంగా ఆయన చిత్ర పటానికి గురువారావు పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. విద్యార్థులు తమ గురువులకు పుష్ప గుచ్చాలు సమర్పించి వారిపై తమ కృత జ్ఞతను తెలిపారు. విద్యార్థులే ఉపాద్యాయులై తరగతులను బోధించారు.కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల ఎజిఎం టి సతీష్ , ఆర్ఐ ఎం వెంకట్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్వేత బాన్స్, డీన్ దుర్గ ప్రసాద్, ఎఓ గోపిచంద్, ప్రైమరీ ఇంచార్జ్ పరమేశ్వరి ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.



**మిర్యాలగూడ టౌన్ :** ఉపాధ్యాయ దినోత్సవం సెప్టెంబర్-5, టీచర్స్ డే సందర్భంగా వ్యాస రచన పోటీలను నిర్వహించనున్నట్టు స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్, నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్ పేర్కొన్నారు. 6 నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థినీవిద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని ప్రకటించారు. “విద్యార్థులకు స్ఫూర్తి ప్రదాత.. ఉపాధ్యాయులకు మార్గ దర్శి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్” డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఈజ్ యాన్ ఇన్ స్పిరేషన్ టూ ద స్టూడెంట్స్ అండ్ గైడ్ టూ టీచర్స్ అనే అంశంపై ఆరు ఏ-4 సైజ్ పేపర్ లకు మించకుండా ఇంటి వద్ద నుంచి లేదా ఉపాధ్యాయుల సమక్షంలో మంచి వ్యాసం రాసి తమకు పంపాలని కోరారు. ఉత్తమ వ్యాసాలను ఎంపిక చేసి బహుమతులు అందజేయనున్నట్టు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని పాఠశాలల్లో చదువుతున్న తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియం విద్యార్థినీవిద్యార్థులు ఈ పోటీలో పాల్గొనవచ్చని తెలిపారు. వ్యాసాలను రాసిన అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్/ సంబంధిత తరగతి ఉపాధ్యాయుడు/ తల్లిదండ్రుల ద్వారా ధ్రువీకరణ చేయించుకున్న వ్యాసాలను న్యూ మున్సిపల్ కాంప్లెక్స్‌లో డైమండ్ బెకరీ పక్కన ఉన్న ఎంఎస్ మొబైల్స్ షాపులో స్వయంగా ఈనెల 9వ తేదీ మంగళవారం సాయంత్రం 8 గంటల లోపు అందజేయాలని కోరారు. వ్యాసం రాసిన పేపర్ పైభాగంపై పేరు, తండ్రి పేరు, తరగతి, ఫోన్ నెంబర్, స్కూల్ పేరు, పాఠశాల నెంబర్ కచ్చితంగా రాయాలని కోరారు. ఉత్తమ వ్యాసాలు అందించిన విద్యార్థులకు జ్ఞాపికలు, పతకాలను అందజేయనున్నట్టు హమీద్ షేక్ పేర్కొన్నారు.

# యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ శంకుస్థాపన



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో యానిమల్ బర్త్ కంట్రోల్ ఏబీసీ సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పాల్గొని శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. అనంతరం మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు నిర్వహించిన హెల్త్ క్యాంప్‌లి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో కోతుల బెరదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే పట్టణంలో వీధి కుక్కల వలన కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని వాటిని నియాంత్రించేందుకు ఈ ఏబీసీ సెంటర్ నీ ప్రారంభిస్తునట్టు తెలియజేసారు. అలాగే మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలకు గాను వారి ఆరోగ్యం కూడా చూసుకునే బాధ్యతగా ఈరోజు హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది కాంగ్రెస్ నాయకులు బిఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# కామ్రేడ్ మందమల్లమ్మకు నివాళు లర్పించిన బంటు వెంకటేశ్వర్లు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలో సిపిఐ పార్టీ సీనియర్ సభ్యులు మందమల్లమ్మ 75 సంవత్సరాలు. అనారోగ్యంతో మృతి చెందినది ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఆమె పార్థవదేహానికి పూలమాలు లేసి ఘనంగా సంతాపం నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందుల మల్లమ్మ పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేదని వారన్నారు ఆమె మృతి సిపిఐ పార్టీకి గ్రామ శాఖకు తీరని లోటని వారన్నారు ఆమెకు ఆమె కుటుంబ సభ్యులకు సిపిఐ పార్టీ ప్రగాఢ సంతాపం సానుభూతి తెలియజేసిందని వా రన్నారు సంతాపం తెలియజేసిన వారిలో గ్రామ శాఖ కార్యదర్శి గువ్వల మట్టయ్య మంద లింగయ్య మహిళా సమాఖ్య నాయకురాలు ఎర్ర ప్రమీల లలిత శ్రీను వెంకన్న రవి తదితరులు నివాళులర్పించారు.

# రమా ఆసుపత్రి ప్రారంబోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలనిలో నూతనంగా నిర్మించి ప్రారంబించబడిన రమా మల్టి స్పెషాలిటి ఆసుపత్రి ప్రారంబోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే లు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహ రెడ్డి అనంతరం ఆసుపత్రి యాజమాన్యం మాజీ ఎమ్మెల్యే లను శాలువాతో సత్కరించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కోరారు. కార్యక్రమములో దూదిమెట్ల బాలరాజు యాదవ్, చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి,ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, జూలకంటి రంగా రెడ్డి,మట్టపల్లి సైదయ్య యాదవ్, చౌగాని బిక్షం గౌడ్, అంగోతు హతిరాం నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, మలవాత్ రవీందర్ నాయక్, ఎండి.షోయబ్, నంద్యాల శ్రీరాం రెడ్డి, కోర్రపిడత లింగరాజు,ఆయిల వెంకన్న,మజ్జిగపు సుధాకర్ రెడ్డి, చేలిమెండ్ల పద్మయ్య,తిరందాస్ విష్ణు,నల్లగంతుల నాగభూషణం,యర్రయ్య, బాల సత్యనారాయణ, రఫీ భాయ్,గద్దగుండు బాల నాయక్,ఎల్లుబెల్లి నాగరాజు,గయాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లంబోదరుడి శోభయాత్ర



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనాధునికి పూజలు మండల వ్యాప్తంగా భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన లంబుదరుడి శోభాయాత్రలో చిన్నారులు సైతం భక్తి పాటలకు నృత్యాలు వేశారు. వినాయకుడి పై ఉన్న మక్కువతో చిన్నారులు శోభ యాత్రలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బ్యాండ్ బాజాలు, భక్తుల కోలాటలా నడుమ గణేష్ నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గణనాధుని శోభాయాత్రలో మేము సైతం అంటూ రావిరాల సహస్ర గజేంద్రుడి శోభయాత్రను ప్రారంభిస్తున్నట్లు కూర్చోవడంతో సూర్య కెమెరా క్లిక్ మనిపించింది.

# యూరియా కొరత పై భగ్గుమన్న రైతన్న

## – కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌జామ్



రామన్నపేట, మేజర్‌న్యూస్ ః యూరిత కొరతపై రైతులు స్థానిక పిఏసిఎస్ కార్యాలయం ఎదుట భువనగిరి – చిట్యాల ప్రధాన రహదారిపై గురువారం బైఠాయించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ రైతులకు యూరియా సమయానికి అందించలేని రాష్ట్ర ప్రభుత్వం గద్దె దిగిపోవాలని,అడ్డదారిలో యూరియా అమ్ముకుంటున్న వ్యవసాయ అధికారిని తక్షణమే విధుల తొలగిం చాలన్నారు. సరిపడా యూరియాను రైతులకు సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించడంతో ట్రాఫిక్‌కు అంత రాయం ఏర్పడటంతో సిఐ ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్ఐ నాగారజు ప్రత్యేక చొరవ తీసుకుని రైతులకు నచ్చజెప్పి ధర్నాను విరమింపజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు పార్టీలకు అతీతంగా పాల్గొని మాట్లాడుతూ యూరియా కొరత తీర్చకపోతే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# విద్యార్థులు సైన్స్ ప్రయోగాల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి



హుజూర్‌నగర్‌టౌన్,మేజర్‌న్యూస్ః విద్యార్థులు సైన్స్ ప్రయోగాల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు షేక్ జాఫర్ అన్నారు. గురువారం స్థానిక వివి.యం, జిల్లా పరిషత్ బాలికల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులలో సైన్స్‌పట్ల ఆసక్తి పెంపొందించుటకు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ ప్రదర్శనను చేయడం జరిగింది. విద్యార్థులు సైన్స్ విజ్ఞానాన్ని నేర్చుకుని నిత్య జీవితంలో వినియోగించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం బీరెల్లి శ్రీనివాసరెడ్డి, దాడి నర్సిరెడ్డి, తాతారాజు శ్రీనివాస్, సిట్టస్ అనిత, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు,జిల్లా ఉపాధ్యక్షులు పి.వి దుర్గాప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

# గౌడ సంఘ భవన శంకుస్థాపన



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః మండల పరిధి చిన్నకోండూర్ గ్రామంలో స్థానిక మునుగోడు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి నూతన గౌడ సంఘం భవనంకు 10 లక్షల వ్యయం తో మంజూరు చేశారు. గురువారం శంకుస్థాపన కార్యక్రమానికి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పాల్గొని శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నియోజక వర్గ కాంగ్రెస్ సమన్వయ కర్త పబ్బు రాజు గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మండల కమిటి అధ్యక్షులు బోయ దేవెందర్, సింగల్ విండొ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, గ్రామ కమిటి అధ్యక్షులు బక్క కిషన్, మండల ప్రధాన కార్యద ర్శి దోర్నల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బక్క శ్రీనాథ్, గౌడ సంఘం అధ్యక్షులు కాయితి జంగయ్య, బుర్రయ్య, స్వామి, రామాదాసు, అడవయ్య, జంగయ్య, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణం

## ఎరువుల కోసం రైతుల పడరాని పాట్లు

## తక్షణమే యూరియా కొరత తీర్చాలి.

## రైతుల కష్టాలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. గురువారం పట్టణంలోని మిర్యాలగూడ ప్రాథమిక సహకార సంఘం కేంద్రాన్ని సందర్శించి రైతుల పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఎంత యూరియా అవసరముంది.ఇప్పుడు వరకు వచ్చిన యూరియా ఎంత వచ్చింది. ఇంకా ఎంత రావాల్సిందే అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియాను తెప్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ముందుగా ప్రణాళిక వేసుకోకపోవడం, ఆ మేరకు యూరియాను తెప్పించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం బిజెపియేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు యూరియా కేటాయింపు తగ్గించి రైతులకు తీరిన అన్యాయం చేసిందని విమర్శించారు. ఆయకట్టులో వరి పంట సాగు చేసుకుని నెలరోజులు దాటిందని ఇప్పటివరకు రెండుసార్లు యూరియా చల్లాల్సి ఉన్నప్పటికీ ఒకసారి కూడా చల్లలేదని పేర్కొన్నారు. యూరియా కొరత తీవ్రంగా ఉందని, దాని ఫలితంగా దిగుబడులు తగ్గే అవకాశం ఉందని చెప్పారు. యూరియా కోసం రైతులు పగలు రాత్రి అని తేడా లేకుండా సొసైటీల వద్ద అన్నం నీళ్లు మానేసి రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారని కొందరు అనారోగ్యాల పాలై స్పృహ తప్పి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు నాటు వేసే నాటు నుండి పంట అమ్ముకున్నంత వరకు పోరాటాలు చేయవలసిన అవసరం ఏర్పడిందన్నారు. రైతు ప్రభుత్వాలు అని చెప్పుకునే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు కష్టాలు పడుతున్న పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. తక్షణమే అవసరమైన యూరియాను తెప్పించి రైతులకు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, రైతు సంఘం నాయకులు నాగేశ్వర రావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ వేషధారణలో



మర్రిగూడ, మేజర్ న్యూస్: ఉపాధ్యాయ వృత్తి దైవంగా భావించి అంకితభావంతో పనిచేసి అంచలంచలుగా దేశ అత్యున్నత మొదటి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి వరకు ఎదిగిన డా" సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మండలంలోని రా0రెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆ మహనీయుడి వేషధారణలో చిన్నారి కనిపించి చూపులను ఆకట్టుకుంది. విద్యార్థుల సృజనాత్మకతకు విచిత్ర వేషాదరణకు ఆంధ్రుడైన ఆ పాఠశాల ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు ను పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అంజయ్య, రత్నకుమారి తదితరులు ఉన్నారు.

# వినాయకుడి ఊరేగింపుల్లో డీజేలకు అనుమతి లేదు



మునగాల, మేజర్‌న్యూస్ : వినాయకుడి నిమజ్జనోత్సవాల్లో భాగంగా ఊరేగింపు సమయంలో డీజేలకు అనుమతి లేదని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ గురువారం పత్రిక ప్రకటనలో స్పష్టం చేశారు. నిబంధన లను అతిక్రమించి డీజేలను ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుం టామని ఆయన హెచ్చరించారు. నిమజ్జన సమయంలో చెరువులు, వాగుల వద్దకు చిన్నపిల్లలను తీసుకు పోరాదని సూచించారు. మండల ప్రజలు శాంతి భద్రతలను కాపాడుతూ సాంప్ర దాయ బద్ధంగా ఉత్సవాలను నిర్వహించాలని ఎస్సై సూచించారు.

# నాలుగు కోట్లు విలువ చేసే ఇంటిని యాదగిరిగుట్ట నరసింహా స్వామికి విరాళం

## ఈవో వెంకట్రావు సమక్షంలో దేవుడి పేరు మీదకి రిజిస్ట్రేషన్ చేసిన దాత ముత్తినేని వెంకటేశ్వర్లు






యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : హైదరాబాద్‌లోని తిలక్‌నగర్‌లో దాదాపు నాలుగు కోట్లకి పైగా విలువ చేసే ఇంటిని యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహా స్వామి దేవుడికి విరాళంగా అందజేశారు. గురువారం చిక్కడపల్లి లో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో దేవుడి పేరు మీదకు యాదగిరిగుట్ట టెంపుల్ ఈవో వెంకటరావు సమక్షంలో ఆ భవంతిని ట్రాన్స్‌ఫర్ చేయించారు. ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి ముత్తినేని వెంకటేశ్వర్లు, తిలక్ నగర్ లోని తన సొంత ప్రాపర్టీ 152 గజాలలో నిర్మితమైన జీ౦3, పెంట్ హౌస్ కలిపి ఉన్న ఇల్లు దేవస్థానానికి అందజేశారు. రిజిస్ట్రేషన్ అనంతరం సంబంధిత డాక్యుమెంట్లను ఆయన, ఈవో వెంటకరావుకి, టెంపుల్ చైర్మన్ నరసింహమూర్తి, దేవస్థాన అధికారుల సమక్షంలో దేవస్థానానికి అందజేశారు. ఈ సందర్భంగా ఈవో వెంకటరావు, దాత వెంకటేశ్వర్లును స్వామివారి కండువాతో సన్మానం చేశారు. స్వామివారి ప్రసాదం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. లక్ష్మీనరసింహ స్వామి మీద భక్తితో విలువల ప్రాపర్టీని ట్రాన్స్ ఫర్ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పుడైనా టెంపుల్ వచ్చి ఆ స్వామి వారి ఆశీస్సులు పొందవచ్చని చెప్పారు. స్వామివారి అనుగ్రహం ఎల్లవేళలా ఉంటుందని స్పష్టం చేశారు. కాగా, దాత ముత్తినేని వెంకటేశ్వర్లును రాష్ట్ర దేవాదాయ శాఖ కొండా సురేఖ, ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్ ప్రత్యేకంగా అభినందించారు.

సూర్య



# ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఐక్యతతో నిర్వహించుకోవాలి

## మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి

రామన్నపేట, మేజర్‌న్యూస్ ః గ్రామ ప్రజలు ఒకే కుటుంబంలాగా ఐక్యతతో గణపతి



నవరాత్రి ఉత్సవాలతో పాటు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించుకోవడం ప్రశంసనీయమని వెల్లంకి గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి అన్నారు. గ్రామంలోని 6వ వార్డులో తంగళ్ళ గడ్డ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఉట్లు కొట్టే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రశాంతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగించుకొని నిమజ్జనాన్ని జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పున్న వెంకటేశం, పిట్ట మహేందర్ రెడ్డి, ఎడ్ల నరేందర్ రెడ్డి, ఈడెం శ్రీనివాస్, పాశం సతీష్‌రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లక్ష్మి గణపతి హోమం కుంకుమార్చన కార్యక్రమం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో రాణీ రుద్రమాదేవి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా 9వ రోజు లక్ష్మి గణపతి హోమం కుంకుమార్చన కార్యక్రమం కమిటి అధ్యక్షురాలు పోలోజు శ్రీలత సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాంధీ గ్లోబల్ మండల కమిటి అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య, డాక్టర్ ఉజ్జిని మంజుల పాల్గోని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పద్మ, అరుణ, ప్రశాంతి, రమణ, సరిత, మేఘన, వాణి తదితరులు పాల్గోన్నారు.

# రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ వినతి

చిట్యాల, మేజర్‌న్యూస్ : రైతుల సమస్యలను పరిష్కరించాలని, యూరియాని తక్షణం అందుబాటులో ఉంచాలని కోరుతూ నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొలను వెంకటేష్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, బొబ్బలి శివశంకర్ రెడ్డి, శ్రీశైలం, ఆగు అశోక్, సాయి రెడ్డి ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా టీచర్స్ డే వేడుకలు




మునుగోడు, మేజర్‌న్యూస్ : సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమైనది అని లయన్స్ క్లబ్ ఆఫ్ మునుగోడు వైస్ ప్రెసిడెంట్ లయన్ మిర్యాల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ మునుగోడు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను జెడ్‌పిహెచ్‌ఎస్, ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలకం అన్నారు. నిజమైన జాతీయ నిర్మాణం తరగతి గదుల నుంచే మొదలవుతుందన్నారు.అనంతరంలయన్స్ క్లబ్ ఆఫ్ మునుగోడు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.బాల ప్రసాద్, ఉపాధ్యాయులు కే.సత్తిరెడ్డి, డి.వెంకటేశ్వర్లు, ఎస్ చంద్రం, పి.సదా లక్ష్మి, పి.వెంకట్ రెడ్డి, గీత వాణి, రాజేశ్వరి, అన్నెపు రెడ్డి, హాసన్ కలీం, స్వామి, సబిత, సత్తయ్య, గంగావతి, రత్నయ్య, మంజుల, బాబు రావు, ప్రదీప్, హేమలత, విద్యాసాగర్, ఉపేందర్, హేమలత, విద్యాసాగర్, ఎస్ లక్ష్మి, హీన కౌసర్, ఇందిర దేవి, రాజు, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి బిక్షమయ్య గౌడ్, ఉపాధ్యాయులు వీరమల్ల అపర్ణ, గంగాధర నవ్య, పనస లక్ష్మీ ప్రసన్న మరియు వాలంటీర్లు పర్వీన్, త్రివేణి, మనీశ్వరి లను శాలువాలతో, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మునుగోడు ఆధ్వర్యంలో సన్మానించిన క్లబ్ సభ్యులకు ఉపాద్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ లయన్ పాలకూరి నరసింహ, ట్రెజరర్ లయన్ మిర్యాల వెంకటేశం, లయన్ నారబోయిన సుధాకర్, లయన్ మిర్యాల మధుకర్, లయన్ రావిరాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గాదరి మారయ్య జ్ఞాపకార్థం మునుగోడు జెడ్పీ హైస్కూల్‌కు

# అభ్యసన సామాగ్రి అందజేత

## - రూ.లక్ష విలువగల కంప్యూటర్, స్కానర్, ప్రింటర్ బహుకరణ




మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కీర్తిశేషులు గాదరి మారయ్య జ్ఞాపకార్థం సతీమణి గాదరి సుజాత కుమారులు రిటైర్డ్ పిఇటి గాదరి కిరణ్ కుమార్,తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్‌లు లక్ష రూపాయల విలువ గల కంప్యూటర్, స్కానర్, మరియు ప్రింటర్‌లను గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె బాల ప్రసాద్ కి అందజేశారు. ఈ సందర్భంగా గాదరి మారయ్య సతీమణి సుజాత మాట్లాడుతూ పాఠశాలకు బహుకరించిన కంప్యూటర్ స్కానర్ ను ఉపయోగించి విద్యార్థులకు అవసరమైన అభ్యసన సామాగ్రిని అందజేసి వారి అభివృద్ధికి పాటు పాడాలని ఉపాధ్యాయులను కోరారు. తమ కుటుంబ మిత్రుడు ఈ పాఠశాలలో పనిచేసే వ్యాయామ ఉపాధ్యాయుడు విద్యాసాగర్ కోరిక మరియు తనకి మునుగోడు పట్టణంతో ఉన్న అనుబంధం వలన పాఠశాలకు విరాళంగా బహుకరించమన్నారు.పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సక్రమంగా వీటిని ఉపయోగించుకోవాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల ప్రసాద్ పాఠశాలకు కంప్యూటర్ ప్రింటర్ స్కానర్ ను బహుకరించిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్‌కి వారి మాతృమూర్తి గాదరి సుజాతకి సోదరుడు గాదరి కిరణ్ కుమార్ లకి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కీర్తిశేషులు గాదరి మారయ్య సతీమణి సుజాత, కుమారులు గాదరి కిరణ్ కుమార్, గోలి చెన్నకేశవులు, పాఠశాల ఉపాధ్యాయులు కె.సత్తిరెడ్డి, వెంకటేశ్వర్లు,విద్యాసాగర్, పిడి చంద్రం,కే.రత్నయ్య, వెంకట రెడ్డి, రాజేశ్వర్, మేకల అన్నపరెడ్డి,సందా బాబురావు, సత్తయ్య, సబిత, సదా లక్ష్మీ, గీత వాణి తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్య కృపతో అందరికీ ఆరోగ్యం ఐశ్వర్యం కలగాలీ

## ఈఎల్వి ఫౌండేషన్ చైర్మన్ ఇరిగిదిండ్ల భాస్కర్



మునుగోడు, మేజర్‌న్యూస్ : గణపయ్య కృపతో అందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలనీ ఈఎల్వి ఫౌండేషన్ చైర్మన్ ఇరిగిదిండ్ల భాస్కర్ ఆకాంక్షించారు. గురువారం మునుగోడు మండల కేంద్రంలోనీ 8వ వార్డులో నెలకొల్పిన గణేష్ నవరాత్రుల సందర్భంగా గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తుల గణపయ్య విగ్రహాన్ని పూలమాలలతో, పండ్లు సమర్పించి కొబ్బరికాయలు కొట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొని, ప్రజలందరూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఎల్వి ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత క్లస్టర్‌ని సందర్శించిన చేనేత జౌలి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ఒక కోటి 73 లక్షలతో నిర్మించిన చేనేత క్లస్టర్ భవనమును గురువారం జిల్లా చేనేత జౌలి శాఖ డైరెక్టర్ శ్రీనివాస్ సందర్శించి, అందులోని మగ్గాలను పరిశీలించారు. ప్రధానంగా జకాట్ మగ్గం పరిశీలించి చేనేత కార్మికులతో మాట్లాడారు. భవిష్యత్తులో చేనేతకు సంబంధించిన ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలకైనా తోడ్పాటు ఉంటుందని, చేనేత కార్మికులకు సంబంధించిన అన్ని ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఏడిఓ సంతోష్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోచం కన్నయ్య,మండల అధ్యక్షులు వంగరి రాములు, ఉపాధ్యక్షులు పసునూరి యాదయ్య, చుంచు లక్ష్మయ్య, సంఘం మేనేజర్ వేముల నర్సయ్య,రహీంఖాన్ పేట సొసైటీ సంఘ అధ్యక్షులు కొక్కుల సత్యనారాయణ,వంగరి బాలరాజు,పోచం రాజు,రేగోటి శ్రీనివాస్,రేగోటి యాదగిరి, పసునూరి నారాయణ, పసునూరి సురేష్,బండారు వాసు,వేముల దశరథ, చిందం చంద్రమౌళి, ఇన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలను పాలకులు వెంటనే పరిష్కరించాలి



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః ప్రజా సమస్యలను పాలకులు వెంటనే పరిష్కరించాలని లేనియెడల ప్రజాపోరాటాలను ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్‌లు డిమాండ్ చేశారు.సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం లింగగిరి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల మూలంగా గ్రామాలలో డ్రైనేజీలు లేక వరద ఎక్కువై ఇండ్లలోకి నీళ్లు చేరడంతొొఓ ఇండ్లల్లో ఉండలేకపోతున్నామని అన్నారు. ప్రభుత్వం అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెల్లంశెట్టి వీరస్వామి, బుజ్జి బాబు,శ్రీను,పుల్లయ్య,లక్ష్మయ్య,వెంకన్న,సైదమ్మ పాల్గొన్నారు.

# నాట్కో ఫార్మాసూటికల్స్‌లో నిరసన సెగ

## - ఉద్యోగుల శ్రమను దోపిడీ చేస్తున్న యాజమాన్యం




నందికొండ, మేజర్‌న్యూస్ : గత 23 సంవత్సరాలుగా నాట్కో ఫార్మాసూటికల్స్ లోసాధారణ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న తమను రెగ్యులర్ చేయడంతో పాటు పేస్కేలు అమలు చేయాలని సాధారణ ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు గురువారం మధ్యాహ్నం నాట్ కో ఫార్మసిటికల్స్ ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం 23 మంది ఉద్యోగులు గత 23 సంవత్సరాలుగా నాట్కో ఫార్మాసూటికల్స్ లో సాధారణ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారని కంపెనీ యాజమాన్యానికి దశాబ్ద కాలంగా తమను రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రతతో పాటు పేస్కేలును అమలు చేయాలని తమ గోడును యాజమాన్యానికి వెళ్ళబోస్తున్నా పట్టించుకోవడంలేదని రెండు దశాబ్దాలకు పైగా విధులు నిర్వహిస్తున్న తమను కాదని కొద్దిరోజుల క్రితమే విధుల్లో చేరిన 9 మందిని రెగ్యులర్ చేయడం ఎంతవరకు సమంజసం అని వారు కంపెనీయాజమాన్యాన్నినిలదీశారు. తమను రెగ్యులర్ చేసేదాకా నిరసన కార్యక్రమాలు చేపడుతూనే ఉంటామని వారు స్పష్టం చేశారు.శ్రమను దోపిడీ చేస్తున్న కంపెనీ యాజమాన్యం... 240 రోజులు లేదా ఒక సంవత్సరం పైబడి ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత న్యాయమైన వేతనాలు అందించడం ఆరోగ్య భద్రత తోపాటు, సంక్షేమం కాపాడటం అదేవిధంగా యజమానులు కార్మికుల మధ్య సమతుల్యం కల్పించి సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని కార్మిక చట్టాలు చెబుతున్నా యాజమాన్యం వాటిని పెడచెవిన పెట్టడం విస్మయానికి గురిచేస్తుంది. నాట్కో ఫార్మాసూటికల్స్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేక పోవడంతో ఉద్యోగులను ఎక్కువ సమయం పని చేయించుకుని తక్కువ వేతనం ఇవ్వడమనేది. ఉద్యోగుల శ్రమను దోపిడీ చేస్తున్నట్లు స్పష్టమవుతుంది. శ్రమను దోపిడీ చేసి కనీస వేతనం కంటే తక్కువ ఇచ్చే యజమానులపై చర్య తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

# గణేష్ నవరాత్రి సందర్భంగా సూచనలిస్తున్న కలెక్టర్



హాలియా, మేజర్‌న్యూస్ : గణేష్ నవరాత్రి లు సందర్భంగా సూచనలు ఇస్తున్న జిల్లా కలెక్టర్ నల్లగొండ పట్టణం నుంచి అనేక వినాయక విగ్రహాలు రావడం జరుగుతుంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అధికారులకు సూచించడం జరిగినది. వినాయక నిమజ్జనం చేయు హాలియా 14 మైల్ ఎడమ కాలువను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్పీ సబ్ కలెక్టర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గురుపూజోత్సవ వేడుకల్లో ఉపాధ్యాయుడి వినూత్న వితరణ



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో గురువారం గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు తమకు విద్యను బోధించే గురువులందరినీ ఘనంగా షాలువాలతో సత్కరించి మెమొంటోలను అందజేశారు.ఈ సందర్భంగా అదే పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేయుచున్న సామ సవేందర్ రెడ్డి పాఠశాలలోని విద్యార్థులందరికీ 20 వేల రూపాయల విలువగల అలారం గడియారాలను మండల విద్యాధికారి రాములు నాయక్, మండల నోడల్ అధికారి డి. శివయ్య ల చేతుల మీదగా విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు రోజువారి దినచర్య లో భాగంగా బ్రహ్మ ముహూర్తంలో మేల్కొని బ్రహ్మ ముహూర్తంలో వారి దినచర్య మొదలవ్వాలని, విద్యార్థులు జగజ్జేతలుగా నిలవాలనే ఆకాంక్షతో ఈ అలారం గడియారాలను అందజేయడం జరిగిందని వారు తెలిపారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం జరగనుండగా ఆ రోజు సెలవు దినం కావడంతో మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని పాఠశాలలలో గురువారమే ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనంతుల కళావతి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ ధర్మానపు వెంకటమ్మ, ఉపాధ్యాయులు శ్రీ రామదాసు మాధవి, ఏనుగుతల జ్యోతి, సిఆర్ పి లు రవీందర్, జానకిరాములు వీరస్వామి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటిటి పత్రిక ఇంటింటికి చేరుటకు పోస్టఆఫీస్‌లో ప్రాతినిధ్యం

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః నేరేడుచర్ల,పాలకవీడు మండలశాఖల ఆధ్వర్యంలో టిఎస్ యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పోస్టఆఫీస్‌కు వెళ్లి సబ్‌పోస్టమాస్టర్ ఆంజనేయులను కలిసి ఓటిటి పత్రిక ఇంటింటికి చేరేటట్లు ప్రాతినిధ్యం ఇవ్వాలని వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో జిల్లా ఓటిటి కన్వీనర్ శ్రీనయ్య, మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, విజయశేఖర్, వరప్రసాద్, అక్కయ్యబాబు పాల్గొన్నారు.

# నేడు యూరియా పంపిణీ

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : రైతు సేవ సహకార సంఘం శివన్నగూడ ఆధ్వర్యంలో నేడు యూరియా పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి సాహస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ కార్డు తో పాటు పట్టాదారు పాసు పుస్తకం రైతులు తీసుకొని రావాలన్నారు. ఒక ఆధార్ కార్డు పై రెండు యూరియా బస్తాలు మాత్రమే ఇస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# మేము ఎప్పుడూ ధర్మం వైపు నిలబడతాం

## బిజెపి నాయకులు, కార్యకర్తలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గురువారం రోజు యాదగిరిగుట్ట పట్టణంలో బస్టాండ్ దగ్గర బిజెపి నాయకులు స్వీట్లు పంచుకొని బాణసంచా పేల్చడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య మాట్లాడుతూ స్వామి వారి విద్యుత్ స్తంభాలకు లైటింగ్ బోర్డ్ లు అక్రమంగా అమర్చి స్వామివారి ప్రతిష్టను దెబ్బతీసే విధంగా ప్రవర్తించారు. దీనిపైన బీజేపీ మూడు నెలలుగా గట్టిగా పోరాటం చేస్తూ ఈఓ కి ,ఎండోమెంట్ కమిషనర్ కి ,ప్రిన్సిపల్ సెక్రెటరీ కి ,ఎండోమెంట్ మంత్రివర్యులుకి ,సీఎం పేషీ లో కూడా కూడా ఫిర్యాదు చేసి ఎన్నో నిరసన కార్యక్రమాలు చేసి పోరాటం చేసింది. దీనికి గాను నిన్న రాత్రి ఆ యొక్క లైటింగ్ బోర్డులను దేవస్థానం ఈవో తొలగించినారు. దీనిపైన మేము హర్షం వ్యక్తం చేస్తున్నాం ఇలాగే ముందు కూడా అవినీతిపైన పోరాటం చేస్తూ మాపైన లేనిపోని నిందలు చేసినటువంటి వివిధ రాజకీయ పార్టీలకు మరొకసారి హెచ్చరిస్తున్నాం మేము ఎప్పుడూ ధర్మం వైపు నిలబడతాం అని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మండల మాజీ అధ్యక్షుడు గుంటుపల్లి సత్యం ,జిల్లా కౌన్సిలర్ ఆకుల చంద్రమౌళి ,పట్టణ ప్రధాన కార్యదర్శి మందోజి నరేష్ ,కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్ ,సురేష్ ,సీనియర్ నాయకులు లింకలపల్లి శ్రీను ,రంగ సత్యం ,అశోక్ , బుచ్చిబాబు ,నల్ల వాసుదేవ రెడ్డి, శ్రీశైలం, కార్తీక్, విజయ్, వంశీ ,అనిల్ ,చందు ,బాలు ,సందప్రవీణ్ ,కర్రేశ్యామ్, శ్రీనాథ్ ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం యాదగిరిగుట్ట మండలం లోని తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన పరిష్కరించాలన్నారు. భూభారతి, రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను సాధ్యమై నంత త్వరగా పరిష్కరించి పెండింగ్ లేకుండా డిస్పోజ్ చేయాలన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మండల తహసీల్దార్ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పాత రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని ఆదేశించారు.తహసీల్దార్ కార్యాలయానికి అర్జీదారుని తో కలెక్టర్ మాట్లాడి ఏ సమస్యల మీద వచ్చారో అడిగి తెలుసుకున్నారు. వెంటనే పరిష్కరించాలని తాసిల్దార్ని కోరారు. అనంతరం యాదగిరిగుట్ట మండలంలోని మైలార్‌గూడెంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని అవి ఏఏ దశలో ఉన్నాయో సంబంధిత అధికారులను తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు . ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం లో ఉన్న ఇండ్లకు డబ్బులు తొందరగా గానే మీ అకౌంట్ లలో పడుతున్నాయ అని చెప్పారు. దసరా పండుగ వరకు లబ్దిదారులు ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం చేసుకునేలా ఇంటి పనులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట తహసీల్దార్ ఆఫీసులో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం యాదగిరిగుట్ట మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన పరిష్కరించాలన్నారు దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి, పెండింగ్ లేకుండా డిస్పోజ్ చేయాలన్నారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మండల తహసీల్దార్ లాగిన్‌లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పాత రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయానికి అర్జీదారునితో కలెక్టర్ మాట్లాడి ఏ సమస్యల మీద వచ్చారో అడిగి తెలుసుకున్నారు. వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సీఎం రేవంత్ సర్కార్

## ఎమ్మెల్యే కుంభం



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : నిరుపేదలకు అండగా నిలవడమే సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన రసాల కొమురయ్య అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పోందుతున్నాడు. ఈ విషయాన్ని అతడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే మంచి మనసుతో స్పందించిన ఎమ్మెల్యే.. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.3 లక్షల,50 వేల ఎల్వోసీని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి పేషెంట్ రసాల కొమురయ్యతో పాటు. అతడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై కలెక్టర్ హనుమంతరావు ఆరా

భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలంలోని మైలార్ గూడెంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను గురువారం



కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని ఏ దశలో ఉన్నాయో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లకు డబ్బులు త్వరగానే లబ్దిదారుల అకౌంట్ లలో పడుతున్నాయని చెప్పారు. దసరా పండుగ వరకు గృహ ప్రవేశం చేసుకునేలా ఇంటి పనులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు ఆటంకం కల్పిస్తే కఠిన చర్యలు





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలో శాంతి భద్రతలు కాపాడేందుకు పట్టణంలోని 2 -టౌన్ పోలీస్ స్టేషన్ నందు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో మిర్యాలగూడ వ్యాపారవేత్తలు పట్టణంలో సి సి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు 10 లక్షల రూపాయల చెక్కును కలెక్టర్ కి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ లో శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సహకరించిన వ్యాపారవేత్తలకు పోలీస్ శాఖ తరుపున అభినందనలు తెలియజేశారు.. అలాగే పట్టణంలో పలు ప్రధాన కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ఎప్పుడికప్పుడు పర్యవేక్షిస్తుంటాము అని అన్నారు... ఎవరైనా అసంఘిక కార్యకలాపాలు చేసిన, ఎలాంటి క్రైమ్‌కి పాల్పడినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పోలీస్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# పాఠశాల కొరకు స్థల పరిశీలన



నిడమనూరు, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థల పరిశీలన కోసం మండల పరిధిలోని ఊట్కూరు గ్రామంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్చంద్ర పవార్ గురువారం పర్యటించారు. జానారెడ్డి మరియు స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి గారి ఆదేశాలనూసారం నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి పాఠశాల కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అమిత్ నారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం ,నిడమనూరు తహసిల్దార్ జంగాల కృష్ణయ్య, డిఈ శైలజ, ఎంపీడీవో భోనగిరి రమేష్, మాజీ సర్పంచులు నర్సింగ్ కృష్ణయ్య,విజయ్ కుమార్, పీసీసీ డెలిగేట్ సభ్యులు ముంగి శివ మారయ్య, పోలే రవి, రూపాని కృష్ణయ్య, సర్వేయర్ విజయ్, పంచాయతీ సెక్రెటరీ మాధవి ప్రియ, బోల్లెపెల్లి జానయ్య, శిరీషాల యాదగిరి, నర్సింగ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తవ్వకాలను ఆపాలి : సిపిఎం



నిడమనూరు, మేజర్‌న్యూస్ : నిడమనూరు మండలంలోని మారుతివారి గూడెం గ్రామంలో సర్వేనెంబర్ 840లో సుమారు 30 ఎకరాల ప్రభుత్వ ఏనే భూమి ఆక్రమణలకు గురవుతుందని, యదేచ్ఛగా అక్రమ మట్టితోలకాలు జరుగుతున్నాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్ లు పేర్కొన్నారు. గురువారం పార్టీ సభ్యులతో బృందంగా కలిసి వెళ్లి తవ్వకాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక అధికార పార్టీ నాయకులు యదేచ్ఛగా ప్రభుత్వ భూములలో మట్టి తవ్వకాలు జరిపి, అనధికారికంగా, మట్టి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారన్నారు. రోజు అక్రమంగా మట్టి తరలించుకూపోతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని, ముడుపుల మత్తులో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇష్టారాజ్యంగా అక్రమంగా మట్టి తరలించుకుపోతున్నా మైనింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వ భూములను, ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడాలని, భూ ఆక్రమణలను అడ్డుకొని, అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిన వారిపైచర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మల్లికంటి చంద్రశేఖర్, తోటపల్లి బాల నారాయణ, లంకలపల్లి పరిపూర్ణాచారి, రామ్ మల్లయ్య, సలికంటి, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్యల పై మున్సిపల్ కమిషనర్‌కు

# వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ కేంద్రంలోని అన్ని వార్డుల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ, లైటింగ్ వ్యవస్థని వెంటనే ఏర్పాటు చేయాలని, భువనగిరి రోడ్డుని నాలుగు లైన్లుగా విస్తరణ చేపట్టి డివైడర్ ని ఏర్పాటు చేయాలని, శివనేనిగూడెంలో పోతరాజు కుంటలో ఏర్పాటుచేసిన తాత్కాలితో డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించి నూతన డంపింగ్ యార్డ్‌ను ప్రజలకు ఇబ్బంది లేని ప్రదేశంలో ఏర్పాటు చేయాలని, వాటర్ ట్యాంకులు, పైప్ లైన్‌ల కోసం నిధులు మంజూరు చేసి మంచినీటి సమస్యని పరిష్కరించాలని రైస్ మిల్లుల ద్వారా నల్లటి బూడిద అక్కడ కాలనీ వాసుల ఇళ్లల్లోకి రావడం వల్ల ప్రజలకు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు ఈ సమస్యని వెంటనే పరిష్కరించాలని, చిట్యాల పట్టణ కేంద్రంలో గల ప్రభుత్వ భూములను కబ్జా కాకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలి ప్రభుత్వ భూములు కాపాడాలని డబులు బెడ్ రూమ్ ఇల్లు వేంటనే పేదలకు ఇవ్వాలని కోరుతూ బిజెపి పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్ బిజెపి సీనియర్ నాయకులు అశోక్, కన్నెబోయిన మహలింగం యాదవ్, పల్లె వెంకన్న గౌడ్, గంజి గోవర్ధన్, నాగరాజు, కన్నబోయిన మురళి తదితరులు పాల్గొన్నారు.